ఎపిసోడ్ - 44

# పట్టణీకరణ - ప్రజల బ్రతుకులు

రచన : డా॥ అనురాగ్ శర్మ
స్వేచ్ఛానువాదం : షేక్ గౌస్‌బాషా, అధ్యాపకులు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

## పరిచయం

పట్టణీకరణ - పరిణామాలు, జనాభా విస్ఫోటనానికి కారణాలు - వాటిని ఎదుర్కోవడం ఎలా? - పరిష్కారాలు ఏంటి అనే అంశాలను ఈ ఎపిసోడ్‌లో చర్చించడం జరుగుతుంది. ఒక పరిమిత జనాభా దాటిన నగరాలు మనుగడ సాగిస్తాయా? నిజంగా వలసలు మంచి భవిష్యత్తు కొరకేనా? గ్రామాల నుంచి నగరాలకు, లేదా ఒక దేశం నుంచి మరో దేశానికి వలసలకు ఇంధనం ఏంటి? దీనిపై గ్లోబల్ వార్మింగ్ ప్రభావముందా? మనం తప్పించుకోడానికి ఇతరులపై నెడ్తున్నామా? ఈ వలసలు బలవంతమైనవా? మూలాలను దెబ్బతీస్తున్నాయా? లాంటి విషయాలను తాజా పరిస్థితులతో ఈ ఎపిసోడ్ చర్చిస్తుంది.

## పాత్రలు

| | | |
|---|---|---|
| **(1) నిర్మల్ కుమార్ (50 సం॥)** | **జర్నలిస్టు మరియు ఎడిటర్** | **(ని)** |
| **(2) సుధామయి (48 సం॥)** | **నిర్మల్ కుమార్ భార్య** | **(సు)** |
| **(3) డా॥ శిల్ప (48 సం॥)** | **ఆర్థిక శాస్త్ర ఆచార్యురాలు** | **(శి)** |
| **(4) డా॥ ప్రశాంత్ (53 సం॥)** | **పర్యావరణ శాస్త్ర ఆచార్యులు** | **(ప్ర)** |
| **(5) ఆచార్య నగేష్ (50 సం॥)** | **జంతుశాస్త్ర ఆచార్యులు (ఉమ్మడి స్నేహితుడు)** | **(న)** |
| **(6) రాము (30 సం॥)** | **వెయిటర్** | **(రా)** |

## మార్కెట్ / మాల్ వాతావరణం

ని : సుధా! ఇక వెళ్దాం. అన్నీ కొనేశావు కదా? ఇక పోదాం. జనాలు కూడా పెరుగుతున్నారు. సుధా... ఇంకా ఎక్కడికి వెళ్తున్నావ్?

సు : ఒక్క నిముషమండీ! అక్కడేదో దుప్పట్లు బాగున్నాయి... అన్నా! ఈ దుప్పటెంత?

ని : (నసుగుతూ) నాకర్థమే కావడం లేదు.... ఈ వ్యాపార మేళాలు ఎందుకు నిర్వహిస్తున్నారో! ఈ జనం ఏంటో? ఏం కొంటున్నారో? తిరునాళ్ళని తలపిస్తున్నాయి. పైగా ప్రతి రోజు ఈ మేళాలు ఏంటో... ఉఫ్ (నిట్టూర్పు).

న : ఆఁ... అమ్మకంలో ఆకర్షణ.... ఆపైన డీలా (బిగ్గరగా)

ని : ఎవరది? ఓ మీరా ఆచార్య నగేష్ గారూ! మీరు కూడా ఈ వ్యాపార ఆకర్షణ నుంచి తప్పించుకోలేక పోయారా? జంతుశాస్త్రాన్ని బోధించే మీరు దూరంగా ఉండలేక పోయారా?

న : అయ్యా... నిర్మల్ కుమార్ గారూ! నేనేమీ ఇష్టపడి రాలేదు. నేనిక్కడికి లాగబడ్డాను... అంతే! (నవ్వులు)

శిల్ప : నేను కూడా అంతే!

ని : ఓహ్... డా॥ శిల్పగారూ... మీరు కూడా ఇక్కడ!

శి : నమస్కారం డా॥ నిర్మల్ గారు... నమస్తే డా॥ నగేష్ గారూ! నేను కూడా బలవంతంగా వచ్చానిక్కడికి. మా అమ్మాయి రెండు సంవత్సరం యం.బి.బి.యస్. చదువుతోంది కదా! ఫ్యాషన్ పిచ్చి. మార్కెట్‌లోకి కొత్త డిజైన్ వచ్చిందా, వెంటనే కొనాలి. అలాగే మా అబ్బాయి ఓ జెర్కిన్ కావాలన్నాడు... ఇక తప్పలే, రావలసి వచ్చింది.

ని : ఆర్థిక శాస్త్రాన్ని బోధించే మీరు తప్పించుకోలేక పోయారన్న మాట. (నవ్వులు)

న : అలాగా! మరి మీ పిల్లలేరి?

శి : వాళ్ళు రాలేదు సార్! వాళ్ళకేం కావాలో వాళ్ళ నాన్నకి చెప్పేశారు. వారు దుకాణంలోకి వెళ్ళి వున్నారు.

న : ఓహో! డా॥ ప్రశాంత్‌గారు కూడా వచ్చారన్న మాట. అవునూ ప్రశాంత్ గారి కొత్త పుస్తకం 'పట్టణాల విస్తరణ – కుదించుకుపోతున్న జీవితాలు' ఇదే కదా!

శి : అవునండీ నగేష్ గారూ! మీరు చెప్పింది కరెక్టే.

న : నాకర్థం కానిదదే! పట్టణాలు విస్తరిస్తే ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరగాలి కదా? దానికి భిన్నంగా కుదించుకు పోతున్నాయి. ఆశ్చర్యం కలుగుతోంది.

.. 2.

ని : మా సుధ కూడా ఇక్కడే ఉంది... అదిగో... నీ షాపింగ్ అయిందా తల్లీ! నీక్కావలసినవి దొరికాయా? ... నమస్తే ఆచార్య ప్రశాంత్ గారూ!

ప్ర : నమస్తే సుధ గారూ... నమస్తే నిర్మల్ గారూ! నమస్తే నగేష్ గారూ,, అందరికీ నమస్కారం.

శి, న: నమస్తే ... నమస్తే!

సు : అందరికీ నమస్కారం... నాక్కావాల్సినవన్నీ దొరికాయి. అదృష్టవంతురాలిని. సరే! ఎలాగూ అందరం కలిశాం కదా! ఈ సంతోష సమయాన్ని అలా కాఫీ త్రాగుతూ గడిపితే బాగుంటుంది కదా!

న : మంచి ఆలోచన.... సుధా మేడమ్! దగ్గర్లోనే మంచి హొటల్ ఉంది. వెళ్ళి అక్కడ కూర్చొని పిచ్చాపాటీ మాట్లాడుకుందాం.

(అందరూ నవ్వుతారు... నడక శబ్దం)

ప్ర : ఆఁ... పదండి వెళ్దాం!

(మార్కెట్ వాతావరణం తగ్గిపోతూ హొటల్ వాతావరణం– ప్రశాంతం – క్లాసికల్ సంగీతం లీలగా వినిపిస్తూ ఉంటుంది).

రా : సార్స్ ... నమస్తే! ఏం చెప్పమంటారు? దోశ, ఇడ్లీ, పొంగల్, వడ...? టీ, కాఫీ?

సు : నాలుగు మసాలా దోశలు... నాలుగు కాఫీ, సరిపోతాయి కదా!

న : వద్దు మేడమ్. 3 మసాలా దోశ, ఒక వైట్ ఇడ్లీ, వడ... నాలుగు కాఫీలు... ఓకే!

ని : ఒకటి చక్కెర లేని కాఫీ!

సు : హొా! మరచాను చెప్పడానికి.

ని : అందర్నీ చూచిన సంతోషంలో నా డైట్ మరచినట్లున్నావ్. (అందరూ నవ్వుతారు).

శి : నగేష్ గారూ! మీరు ఇంతకుముందు అడిగిన ప్రశ్నను ఇప్పుడు ప్రశాంత్‌గారిని అడగవచ్చు.

ప్ర : (ఆశ్చర్యంగా) ప్రశ్నా? నాకా? దేని గురించి?

శి : మీ కొత్త పుస్తకం పేరు గురించి నగేష్ గారి విచారణ. అదే 'పట్టణాల విస్తరణ – కుదించుకుపోతున్న జీవితాలు'.

సు : నగరాలు విస్తరిస్తే ఎందుకు జీవన ప్రమాణాలు తగ్గుతాయి? జనాభా విస్తరిస్తుంది కదా... అయినా మీ శీర్షిక నాకైతే బోధ పడలేదు.

న : సుధా మేడమ్! మీలాగే నా బుర్రకు కూడా అర్థం కాలేదు.

... 3.

(ప్రశాంత్ వైపు తిరిగి) ప్రశాంత్ గారూ! మీరు పర్యావరణ ప్రేమికులు. మంచి రచయిత. మీరే వివరించాలి.మానవుల జీవన శైలిపై మరియు నిలకడైన అభివృద్ధిపై నగరీకరణ ప్రభావం ఎలా పడుతుందో!

(మెల్లిగా నవ్వుతూ)

ప్ర : నగేష్ గారూ... మీరు అర్థం చేసుకోడానికి ప్రయత్నించండి. నేను చెప్పిన పద్ధతిలో ఆలోచించండి. ఇప్పుడు ఏం జరుగుతుంది? నగరాలు విస్తరిస్తున్నాయి, పట్టణాల విస్తీర్ణం పెరుగుతోంది. కాని పల్లెలు అదృశ్యమై పోతున్నాయి.

న : అంటే నగరాలు అభివృద్ధి చెందకూడదా? అలా అయితే మీ పుస్తక శీర్షిక 'పట్టణాల విస్తరణ – కుదించుకుపోతున్న జీవితాలు' కు బదులుగా 'పెరుగుతున్న నగరాలు – తరుగుతున్న పల్లెలు' అని పెట్టవచ్చు కదా?

ప్ర : (బిగ్గరగా నవ్వుతూ) నిజానికి మీ అభిప్రాయమూ తప్పు కాదు. అయితే పట్టణాలలో ఉన్న వనరులతో పోల్చినపుడు పల్లెల నుంచి జరుగుతున్న వలసలు వేదనకు గురిచేస్తున్నాయి. దాంతో పట్టణాలలోని ప్రజల జీవన విధానంపై వత్తిడి పెరుగుతున్నది. మీకర్థం కావడం లేదా? నగరాల విస్తరణ, వేగాంగా వృద్ధి చెందుతున్న పట్టణీకరణ ప్రభావం అక్కడ నివసించే ప్రజల జీవన ప్రమాణాలపై ప్రభావం చూపుతున్నాయని. ఆ కారణంగా మానవ సంబంధాలు మృగ్యమౌతున్నాయి. సోదరభావం కొరవడుతున్నది. నేను చెప్పాలనుకున్నది ఏంటంటే జీవన శైలి మార్పులు సంభవిస్తున్నాయి. జీవిత విలువలు దిగజారి పోతున్నాయి.

సు : (సౌమ్యంగా) ప్రశాంత్ అన్నా! నేనిప్పుడే దుకాణం వానితో బేరమాడి తలబొప్పి కట్టి వచ్చాను. కష్టమైన విషయాలను నా మెదడు స్వీకరించే స్థితిలో లేదు. కాబట్టి సులభంగా అర్థమయ్యే భాషలో చెప్పండి.

ప్ర : (నవ్వుతూ) సుధామయి గారూ! 2007లో ఓ నిజం తెలిసొచ్చింది, అదేంటంటే, ఎక్కువమంది ప్రజానీకం పల్లెల్లో కన్నా పట్టణాలలో ఉన్నారు. 2014లో జరిపిన సర్వే ప్రకారం ప్రపంచ జనాభాలో 54% పట్టణాలలోనే ఉన్నారు. ఇది 2050 నాటికి 66 శాతానికి చేరుకుంటుందని అంచనా.

ని : అవును ప్రశాంత్! పల్లెసీమలు పట్టణ బాట పట్టాయి. బ్రతుకు తెరువు కోసం, అవకాశాల కోసం, జీవనశైలి మార్చుకోడానికి ఇలా అనేక కారణాలతో పల్లె సీమలు, పల్లెవాసులు క్రమేపీ పట్టణాల వైపు చూడడం మొదలు పెట్టాయి. మేం చేసింది అదే... ఇందులో తప్పేముంది?

ప్ర : లేదు నిర్మల్ గారూ! నేను అలా రావడం తప్పనడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న వలసలు గమనిస్తే వర్షాభావ పరిస్థితులు, వాతావరణంలో మార్పులు, ఎడారులు పెరగడం, బీడు పెరగడం, యుద్ధాలు, ఏదో ఒక రూపంలో ఇవన్నీ ప్రభావితం చేస్తున్నాయి. పాలకుల పరిపాలనా విధానాలు కూడా కారణమే. మనం పట్టణాల వైపు వచ్చాము. స్వచ్ఛందంగా రాలేదు. బలవంతంగా లాగబడ్డాము. మరోమార్గం లేకుండా పోయింది.

న : బలవంతంగానా? ఎలా?

శి : ఈరోజు మనం ఈ మార్కెట్‌కి ఎలా ఆకర్షితులై వచ్చామో, అలాగేనా?

సు : ఏంటి మీరనేది?

ప్ర : సరే! మనకు దోశెలు రావడానికి మరికొంత సమయం పట్టేటట్లుంది కాబట్టి మీకు విపులంగా వివరిస్తా.

ని : నేనొక మాట చెప్పాలి మీకు. నేను దిన పత్రిక కోసం పట్టణీకరణ వలన జరిగే సాంఘిక – ఆర్థిక అంశాలపై ఒక ఆర్టికల్ రాశాను.

శి : అవును, నాకు తెలుసు. మీరు వ్రాసిన ఆర్టికల్ క్లిప్పింగ్ చదవమని ప్రశాంత్ నాకు యిచ్చారు. మీరు చాలా చక్కగా నగరాల విస్తరణ గురించి రాశారు.

సు : ఎలా విస్తరిస్తున్నాయి నగరాలు?

న : నిర్మల్ గారూ! అంత మంచి కథనం వ్రాసిన మీరు, మీ సుధామయిగారిచేత చదివించలేదా? (నవ్వులు)

ప్ర : అది సహజమే కదా! దగ్గరగా ఉండేవాళ్ళని గుర్తించం కదా!
(అందరూ నవ్వులు)

శి : సుధా! ప్రశాంత్‌గారి వాదన ప్రకారం నగరాల విస్తరణకు కారణాలు మూడు. ఒకటి పల్లెల నుంచి ప్రజల వలసలు, రెండు వలసలకు దారితీస్తున్న పాలకుల విధానాల కారణంగా దగ్గరలోని ప్రధాన నగరాలకు వలసలు వస్తున్నారు.

సు : అదే కదా! ఢిల్లీలో జరుగుతున్నది.

న : అవును సుధా మేడమ్! దాదాపు అన్ని పెద్ద పట్టణాల పరిస్థితి ఇదే. మరి మూడో కారణ మేమంటారు?

శి : తరానికి, తరానికి సహజంగా పెరుగుతున్న జనాభా.

శి : శిల్పా! నేను వ్రాసిన వ్యాసంలో ఈ విషయాన్నే ప్రస్తావించాను. తండోపతండాలుగా తరలివస్తున్న జనాభాతో ఈ నగరాలు తట్టుకోగలవా, మనుగడ సాగిస్తాయా అని. అభివృద్ధి చెందుతున్న దేశాలు వలసల ద్వారా నగరాలకు తరలివచ్చిన పేద ప్రజానీకానికి కావలసిన సౌకర్యాలు సమకూర్చే పరిస్థితి ఉందా అని.

ప్ర : అవును. నిజమే! మీరు ప్రశ్నించిన అంశమే నా పుస్తకానికి శీర్షిక, అందుకే ఆ పేరు పెట్టాను. మనం అభివృద్ధి చెందుతున్న దేశాలను దృష్టిలో ఉంచుకొని మాట్లాడితే, పట్టణాల విస్తరణ ప్రధానంగా పల్లెవాసులు నగరాలకు వలసరావడమే. ఐక్యరాజ్య సమితి ఇచ్చిన నివేదిక ప్రకారం వారినికి 30 లక్షల మంది పల్లెల నుంచి నగరాలకు వలస వస్తున్నారు. సడ్నీ, లండన్, న్యూయార్క్ లాంటి నగరాలలో 35% జనాభా వలస జనాభానే.

శి : బ్రస్సెల్స్, దుబాయి లాంటి చోటైతే ఇది 50కి మించి ఉంది.

సు : నిజంగానా... 50%కి మించి ఉందా?

శి : అవును.

ప్ర : 2015లో ప్రచురించిన ప్రపంచ వలసల నివేదిక ప్రకారం ఒక ప్రక్క పట్టణాల విస్తరణపై ప్రపంచవ్యాప్తంగా ఓ భయం ఉన్నా భారీ వలసలు ఉపేక్షించబడ్డాయి. వలస ప్రజానీకానికి త్రాగునీరు, నీడ అందించడం, జీవనాధారం చూపించడం, భృతి కల్పించడం తలకు మించిన భారంగా వుంది.

ని : అవును.... అది సహజమే కదా! పల్లె ప్రజలు మెరుగైన వసతుల కోసం, బ్రతుకు తెరువు కోసం భారీగా పట్టణాలకు తరలితే పట్టణ వనరులు కుదించుకు పోతాయి కదా!

ప్ర : పట్టణ ప్రజలు ఎటువంటి డిమాండ్లు చేస్తారు? వారి డిమాండ్లు నెరవేరనందువల్ల.....

సు : నేరాల రేటు పెరుగుతుంది.,

శి : నిజమే! కాని ఒక్క నేరాల పెరుగుదలే కాదు... త్రాగునీరు, విద్యుత్, వనరులు అందరికీ అందుబాటులో వుండడం లేదు.

న : అవును. నేనూ మీ వాదనతో ఏకీభవిస్తాను. మీరోసారి గతాన్ని అంటే ఓ దశాబ్దం వెనక్కి వెళ్ళి చూస్తే మధ్య తరగతి జీవుల గృహాలు చిన్న గ్యారేజీలా, సరిపడా స్థలం లేకుండా ఉండేవి. స్కూటర్ చాలు కుటుంబ అవసరాలకు అనుకునేవారు. కాని నేటి పరిస్థితి ఏమిటి? ఇంటికి 3 కార్లు, కుటుంబం ఇంట్లో ఉండే కార్లకు పార్కింగ్ ఉండదు. రోడ్లపైనే పెట్టేస్తారు.

... 6.

ఎంత దారుణమంటే కొన్నిసార్లు తోపుడు బండి వ్యాపారస్తులు బండ్లు తిరగడానికి కూడా స్థలముండదు. జనాభా పెరుగుదలతో పాటు కొన్ని వత్తిడులు కూడా వచ్చిపడ్డాయి.

శి : నగేష్ గారూ! ఇక బోరు పంపుల విషయానికి వస్తే దాదాపు ఇంటికో బోరు బావి ఉంది. భూగర్భ జలాలన్నింటిని తోడేస్తున్నారు. ఫలితంగా బూగర్భ నీటి స్థాయి తగ్గిపోతూ ఉంది.

సు : విద్యుత్ కొరత చెప్పనలవి కాదు. కోతలు ఎక్కువ. ప్రతి వస్తువూ ఖరీదై పోయింది. తగినంత ఆహారం లేదు... ఆహార బాధ్యత తక్కువ.. తినే నోళ్ళు ఎక్కువ.

రాము: సార్లూ! దోశ ఇంద, పొంగల్ ఇంద... సార్!

సు : పొంగలి నాకివ్వండి.. దోశ వారికివ్వండి. వెయిటర్!... ఇంకాస్త చట్నీ, సాంబారు తీసుకురా. ఆఁ! చాలు. ధన్యవాదాలు.

న : మీరు చాలా బాగా పరిశీలించారు మేడమ్. అనేకమంది అన్నార్తుల, అభాగ్యుల తొలికేకలు, ఆకలి చావులు, నగరాలలో డిమాండ్ ఎక్కువ, సప్లయ్ తక్కువ వున్న సందర్భాలలో ధరలు సహజంగానే ఆకాశాన్నంటక మరేం జరుగుతుంది? ఇది మార్కెట్ మాయాజాలం... ఉదాహరణకు ఢిల్లీవాసులు దోశలు డిమాండ్ పెరిగితే, సహజంగానే ధరలు పెరుగుతాయి. అయితే నాణ్యమైన వసతులు లభిస్తాయి.

(అందరూ నవ్వుతారు)

ని : నగేష్ గారూ! పల్లెల నుంచి పట్టణాలకు జరుగుతున్న వలసల గురించి ప్రపంచం ఆందోళనతో నిండివుంది. ఐక్య రాజ్య సమితి తన 193 సభ్య దేశాలలో జరిపిన సర్వే ప్రకారం 80% దేశాలు వలసల నివారణకు విధానాలు ఏర్పాటు చేసుకొన్నాయి. అయినా పుట్టుకొస్తున్న ప్రశ్నలేంటంటే ఇవి ప్రజల ఆకాంక్షాలను తీర్చగలుగుతాయా లేదా వలసలను ఆపగలుగుతాయా అని.

ప్ర : నిర్మల్‌గారూ! మీ అభిప్రాయం ప్రకారం ప్రజలు మంచి సౌకర్యాల కోసమే పల్లెల నుంచి వలస వస్తున్నారన్నది. ఇది నిజమేనంటారా?

సు : మరి ఇంకే కారణాలున్నాయంటారు?

న : అవును. ముమ్మాటికీ నిజమే. మంచి వసతులు, మంచి జీవనం కోసమే. అందేకేగా వారిని వలస ప్రజలంటున్నాం.

ప్ర : నిజానికి ఎక్కువమంది వలస ప్రజలు కాదు తరలి వచ్చిన వారే ఎక్కువ.

న : తరలివచ్చిన వారా? ఎందుకు తరలారు? అంటే వారినెవరైనా బలవంతంగా తరిమారా? వారి వారి కలలను, ఆకాంక్షలను నెరవేర్చుకోటానికి పట్టణాలకు వచ్చిన వారిని తరలినవారు అనకూడదేమో!

ప్ర : వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా వ్యవసాయానికి దూరమైనపుడు, వర్షాభావ పరిస్థితుల కారణంగా నాణ్యమైన పంటలు పండనపుడు, ఎరువులు అందుబాటు లేక లేదా రేట్లు పెరగడం కారణంగా వ్యవసాయం చేయలేక పోయినపుడు, పండిన పంటలకు గిట్టుబాటు ధర లేనపుడు, నష్టాలు చవిచూస్తున్న రైతులు బలవంతంగా కూలీలుగా మారి పట్టణాలకు వస్తున్నది నిజం కాదా? వీరేమి ఇష్టంగా రాలేదు కదా!

న : ఎలాంటి స్థానచలనం అనాలి దీన్ని?

శి : వాతావరణ మార్పుల కారణంగా స్థానభ్రంశం.

ని : ఇది పర్యావరణ విపత్తు.

ప్ర : నిర్మల్‌గారూ... అవును... మీరు అర్థం చేసుకోవాల్సింది పల్లె ప్రజలు కేవలం వ్యవసాయం మీదే ఆధారపడి లేరు. ఇంకా అనేక బ్రతుకు తెరువు మార్గాలున్నాయి. చేతి వృత్తులు, చేనేత, వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు కులవృత్తులు ఇలా ఉన్నాయి. కాని వర్షాలు పడకపోతే పంటలు లేవు. వ్యవసాయం చేయకపోతే ప్రజల వద్ద డబ్బు ఉండదు. ఈ పరిస్థితి రైతుపై ఒత్తిడి పెంచుతుంది. కొనుగోలు శక్తి లేకపోతే అన్ని రకాల ఆర్థిక లావాదేవీలు స్తంభిస్తాయి. పని ఉండదు, పని లేకపోతే జరుగుబాటు ఉండదు. జరుగుబాటు కోసం పల్లెలను వదిలిపోక తప్పదు. వీరంతా బలవంతంగా తరలినవారే కదా!

న : వర్షాలు పడక పోవడానికి కారణం గ్లోబల్ వార్మింగ్. భూగోళం వేడెక్కుతుండడమే అంటే వాతావరణ మార్పిడే కారణం.

శి : మీరన్నది నిజమే నగేష్ గారూ! కాని దీనిని ఎవరు గుర్తిస్తున్నారు? అటు పౌరులు గాని, ప్రపంచ సమాజం గాని గుర్తించడం లేదు. ఉదాహరణకు ఢిల్లీ నగరాన్ని తీసుకుందాం. ఇక్కడి ప్రజలు తలసరి 250 లీ. నీటిని రోజుకు వాడుతుంటే... ఉన్నతస్థాయి లాడ్జిలలోని వారు తలసరి 500 లీ. రోజుకు ఖర్చు పెడుతున్నరు. వ్యవసాయానికి నీరు ఉండదు. అంటే వనరులన్నీ నగర కేంద్రంగా మారిపోయాయి. కాబట్టి నగరాలకు వలస తప్పడం లేదు.

... 8.

సు : ఇది మందిది కాదు. మనుగడకు మన్నికైన విధానం కాదిది. ప్రతి ఒక్కరు, ప్రతి విభాగం, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి. పల్లెలు కేవలం ఉత్పత్తుల కేంద్రాలు కావు. సంస్కృతి, కళలు పదిలంగా కాపాడే కేంద్రానల్న విషయం మరిచిపోకూడదు. పల్లెను వదలి నగరాలను విస్తరించుకుంటూ పోతే అదొక అరాచకం.

ని : సుధా! నువ్వు చక్కగా సరైన విశ్లేషణ చేశావు. కాని ప్రశాంత్‌గారు మన్నికైన అభివృద్ధి లేదా నిలకడైన అభివృద్ధి ప్రజల మూలాలను దెబ్బతీయకూడదని, ప్రభుత్వ సహాయం తీసుకునే విధానాలు, పరిపాలన వారికి అందుబాటులో ఉండి ఎక్కుడున్న వారిని అక్కడే ఉండేటట్లు చేయాలని అంటున్నారు.

ప్ర : నిర్మల్! బాగా చెప్పావు. ఒక వ్యక్తి భౌతికంగా గాని, భౌగోళికంగా గాని తరలితే అది అతని మానసిక వైకల్యానికి కూడా దారితీయవచ్చు. సాధారణ పల్లె జీవితం నుండి దూరమైన వీరు స్వార్థపరులుగా మారుతున్న ప్రమాదం, కలలు ఛిన్నాభిన్నమై, బ్రతుకుపై ఆశ సన్నగిల్లుతుంది. ఆకాంక్షలు చచ్చిపోతాయి. చివరకు....

న : అందుకేగా... పెరుగుతున్న పట్టణీకరణ బ్రతులుకు చితిమేస్తున్నది అంటున్నది.

శి : అవును నగేష్ గారూ! మన దృష్టంతా నగరాల అభివృద్ధి, విస్తరణ గురించే గాని, కనీస వసతులకు నోచుకోని పల్లెల గురించి పట్టడం లేదు. ఇది నిలకడైన అభివృద్ధి కాదు. ఈ కారణంగానే సమా.ంలో అరాచకం ప్రబలుతున్నది. మానవ సంబంధాలు మృగ్యమవుతున్నాయి. కరువుకాటకాలు మొదలైనవి...

ని : మీ సందేశం నాకర్థమయింది. ప్రశాంత్! జీవన విధానానికి సంబంధించిన మౌలిక అంశాలను విస్తరిస్తున్నాం... ఇచ్చిపుచ్చుకోవడాలు, సంరక్షణ, ప్రేమ ఆప్యాయతలు... అన్నీ....

సు : ఇవన్నీ వింటుంటే నాకు గాంధీగారు అన్న మాటలు గుర్తొస్తున్నాయి. మీకందరికి తెలిసిందే ఇది 'ప్రకృతి వనరులు ప్రజల అవసరాలకు సరిపడినంత ఉన్నాయి కాని వారి అత్యాశలకు సరిపడినంత కాదు" అన్న విషయం. ఇప్పటికే మనం పర్యావరణాన్ని విధ్వంసం చేసేశాము. కాని తప్పు ఇతరుల మీదకు నెట్టేస్తున్నాం. నిజానికి మనమే నిజమైన దోషులము.

న : అవునవును సుధా మేడమ్! పర్యావరణ పరిరక్షణ, దాని సంరక్షణ మనందరి బాధ్యత. ఈనాటికి మనం చెత్తను నీలం కుండికి, ఆకుపచ్చ కుండికి వేరు చేయలేకపోతున్నాం. చెత్త ఎక్కడంటే అక్కడ స్పృహ లేకుండా వేసేస్తున్నాం. చెత్తను తగలేస్తున్నా పట్టించుకోం. మన ప్రయత్నమంతా

మనం బాగుంటే చాలు, ఇతరులు ఏమైపోతే నాకేమి అనే ధోరణిలో వున్నాం కాబట్టి ఇవన్నీ ఎవరి తప్పిదాలనాలి.... ఇంకెవరివి.... మనవే...

ప్ర : ఇవన్నీ నిజాలే కానీ ఇంకా దారులు మూసుకుపోలేదు. గ్లోబల్ వార్మింగ్ అనేది సమస్యే. నేను కాదనటం లేదు. కాని దాన్నెదుర్కోగలం. అన్ని వసతులు లేదా సౌకర్యాలు నివసించే ప్రాంతంలో ఉంటే ఎవరు మాత్రం వలస బాట పడతారు?

ని : ఉన్న నివాసానికి దగ్గర్లోనే ఉపాధి లభించాలన్నది ప్రాధాన్య అంశం. అప్పుడే గౌరవంగా జీవించగలరు.

శి : మనం పర్యావరణ విషయాలను పునరాలోచించాలి. కొత్త పరిష్కారాలు అన్వేషించాలి. పల్లె ప్రజలకు నమ్మకం కలిగించాలి. పల్లె ప్రజలు బ్రతుకు తెరువు కోసం పట్టణాల వైపు వెళ్ళకుండా ఉండేటట్లు చూడాలి.

ప్ర : అవును సుధగారూ! కూలీల గురించి ఆలోచించాలి. ప్రపంచ వనరులు పరిమితంగా ఉన్న విషయం మరువకూడదు. వనరులను వృధా చేయడమంటే మన గోతిని మనం త్రవ్వుకున్నట్లే... సహజ వనరులను అందరం సమానంగా అనుభవించాలి. శాస్త్ర సాంకేతిక ఫలాలు అందరికీ సమానంగా అందాలి.

ని : ఖచ్చితంగా.. బాగా చెప్పావు. ప్రపంచ అభివృద్ధితో పేదరికం కూడా పోటీపడి పెరిగిపోతున్నది. పేదరిక నిర్మూలనా విధానాలను పటిష్టంగా అమలు చేయాలి. యుద్ధాలు కూడా వలసలకు ప్రధాన కారణాలు. ప్రపంచ యువత మేల్కొంటున్నది. అందరికీ సమాన అవకాశాలు కల్పించండి అని నినదిస్తున్నది. సాంఘిక, సామాజిక సమీకరణలు మారాలంటున్నది. 80% వనరులు 20% వ్యక్తులు చేతుల్లోకి వెళ్ళడాన్ని యువత వ్యతిరేకిస్తున్నది.

రాము: సార్! కాఫీ....!

న : థ్యాంక్యూ... తమ్ముడూ! మంచి టైంలో తెచ్చావు. దోశలు కూడా రుచిగా ఉన్నాయి. ప్రశాంత్ గారూ... పొలాలు బీళ్ళుగా మారుతున్నాయి. యుద్ధాలు పెరిగాయి అని మీరంటున్న విషయాన్ని అంగీకరిస్తాను. అంతిమంగా నిందలు మానవులే భరించాలి... తప్పదు.

శి : అవును నగేష్! ఆత్మగౌరవం, రక్షణ, ఉజ్జ్వల భవిష్యత్తు కోసం అన్వేషణ అన్నీ వలస వ్యక్తుల మూలాలపై ఆధారపడి ఉంటాయి. ఇది ఈనాటిది కాదు. మానవులు సాహసాలు చేయడం ఆరంభించినప్పటి నుంచి ఉంది. మానవ ప్రగతి ప్రజల జీవన విధానాలపై ఆధారపడి వుంటుంది.

.. 10.

ని : అవును శిల్పా... కాని నేడు మానవుల అత్యాశ, మార్కెట్ శక్తులు అన&ఈన కలిసి మానవ సంబంధాలు డబ్బు చుట్టూ తిరేగట్టు చేస్తున్నాయి. డబ్బు మనుషుల్ని శాసిస్తున్నది. మనుషులు డబ్బు మీద ప్రేమలో పడి నిజమైన సంతోషాన్ని కోల్పోయారు.

ప్ర : నిర్మల్‌గారూ...! మీరు జర్నలిస్టు కాబట్టి ఇవన్నీ అర్థం చేసుకోగలిగారు. నేను అర్థవంతమైన మర్పును సూచిస్తున్నాను. నగరాల అవసరం కన్నా పల్లెల అవసరం చాలా ఉంది. ఏవిధంగా అయితే అడవులను, ప్రకృతిని సంరక్షించుకోవాలని అనుకుంటున్నామో.. అలానే పల్లెల్ని, పల్లె జీవనాన్ని కూడా కాపాడుకోవాలి.

న : నాకిప్పుడు అర్థమైంది. వలసలు మనుషుల్ని మారుస్తున్నాయి. ఇది చాలా తీవ్రమైన అంశం. మంచి కాఫీ కోసం మనందరం ఇక్కడి దాకా వచ్చాం. మా కుటుంబ సభ్యులు వారినికి 3 సార్లు మార్కెట్‌కు వస్తున్నారు. నగరాలు ఆకర్షణీయంగా మారి ప్రజల్ని ఆకర్షిస్తున్నాయి.

(నవ్వులు)

సు : నగేష్ గారూ! ఓసారి ఆలోచించండి... పైరగాలి, గిత్తల అడుగుల చప్పుడు.. కుమ్మరి చక్రం.. ఆవుల మంద, అది లేపే దుమ్ముల ధూలి, ముద్ద పప్పు, కల్తీలేని నెయ్యి... కల్మషం లేని మనుషులు, ఆప్యాయతల పలకరింపులు.. రచ్చబండ... ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. ఇవన్నీ పల్లె ఆకర్షణలు. వీటిని పునరుద్ధరించ లేమా? వలసలను నిరోధించ లేమా?

శి : సుధా! భలే చెప్పావ్... సమయం ఆసన్నమైంది. పట్టణ వాసుల్ని పల్లెల వైపు అడుగు లేసేటట్లు చేయాలి. ఇది ఉద్యమంగా సాగాలి.

సు : (నవ్వుతూ) నిర్మలమైన, స్వచ్ఛమైన ప్రేమ గురించి మాట్లాడాను. అదే కీలకమైన అంశం. గ్రామాల్ని మరియు అడవులను గమనంలో పెట్టుకొని మన విధానాలు రూపుదిద్దుకుంటే మనం అనుకున్న గ్రామ స్వరాజ్యం సాధిస్తాం అని నా నమ్మకం.

న : మీ అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నాను. జీవితం బాగుండాలి. బంధాలు-అనుబంధాలు దృఢంగా మారాలి. ప్రేమతత్వం పెరగాలి. భిన్నత్వంలో ఏకత్వం మరచి పోకూడదు. వసుధైక కుటుంబం విధానాన్ని విడనాడకూడదు. రాబోయే తరాలకుమంచి భూమిని, ప్రకృతిని, మానవ సంబంధాలను అందించాలి.

అందరూ ఖచ్చితంగా సాధిద్దాం.

ని : ఇక వెళ్దామా?

అందరూ తప్పకుండా, మన కొంపలు మనకున్నాయి కదా? (నవ్వులు)

**- ముగింపు -**